VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ అక్టోబర్ 16 బుధవారం 2024
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 91


2లో..

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు
### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# దామగుండం కీలకం

సముద్రంపై ఆధిపత్యం ప్రదర్శిస్తున్న దేశాలే శక్తిమంతంగా మారుతున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకు ఈ ఆధిపత్యమే దోహదం చేసిందన్నారు. దామగుండంలో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) రాడార్ స్టేషన్ పనిచేయడం ప్రారంభించాక..





### దేశరక్షణలో ఇక్కడ నెలకొల్పే నౌకాదళ
### వీఎల్ఎఫ్ స్టేషన్‌ది ముఖ్యభూమిక
### ఈ ప్రాజెక్టుతో స్థానికులకు ఉపాధి
### సీఎం రేవంత్‌రెడ్డి పెద్దమనసుతో సహకరించారు
### రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడి
### రాడార్ కేంద్రానికి శంకుస్థాపన

హైదరాబాద్: సముద్రంపై ఆధిపత్యం ప్రదర్శిస్తున్న దేశాలే శక్తిమంతంగా మారుతున్నాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకు ఈ ఆధిపత్యమే దోహదం చేసిందన్నారు. దామగుండంలో వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) రాడార్ స్టేషన్ పనిచేయడం ప్రారంభించాక.. భారత నౌకాదళానికి ఇది అత్యంత కీలకమని రుజువవుతుందని పేర్కొన్నారు. ఈ కేంద్రం మన సముద్ర సంబంధ ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో నిర్మితమవుతోందని, సైనిక సామర్థ్యాలను పెంచుతుందని వివరించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీప్రాంతంలో ఈ స్టేషన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. భారత రక్షణ రంగంలో తనదైన ముద్రవేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి రోజు ఈ ప్రాజెక్టుకు భూమిపూజ జరగడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దమనసుతో సహకరించి సంపూర్ణ మద్దతు ఇచ్చారని, దేశహితంలో రాజకీయాలు అవసరం లేదని చెప్పారని వెల్లడించారు.

**సమష్టికృషితోనే సముద్ర భద్రత**

"ఇండో-పసిఫిక్ రీజియన్‌లో సవాళ్లు పెరిగాయి. సముద్ర ఖనిజ సంపదపై అన్ని దేశాలూ దృష్టి పెట్టాయి. ఈ క్రమంలో సముద్ర భద్రత అనేది సమష్టికృషి అని భారత్‌తో సాగరంలో సరిహద్దులు పంచుకుంటున్న దేశాలు గుర్తించాలి. బయటి శక్తులను మన సరిహద్దుల్లోకి ఆహ్వానించడం మన ఐక్యతను దెబ్బతీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు భారత్‌కు స్నేహపూర్వక దేశాల సహకారం చాలా అవసరం. ఏ ఒక్క దేశం వెనక్కి తగ్గినా భద్రత ప్రమాదంలో పడుతుంది. అందుకే అన్ని దేశాలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం.

**క్లిష్టమైన ఆపరేషన్లలో ఇదే కీలకం**

దేశ రక్షణలో కీలకమైన నౌకాదళ కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంపై దృష్టిసారించాం. దేశంలో రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుతో నేవీలో ప్రతిస్పందన సమయం చాలావరకు తగ్గిపోతుంది. యుద్ధ విధానాలు మారుతున్న దృష్ట్యా యంత్రాలు, మనుషుల మధ్య సమర్థ సమన్వయం చాలా అవసరం. క్లిష్టమైన ఆపరేషన్లలో సాయుధ దళాల కమాండ్ సెంటర్లు, నౌకలు, జలాంతర్గాముల మధ్య సురక్షితమైన రియల్‌టైం కమ్యూనికేషన్‌కు ఇది దోహదపడుతుంది.

సభలో మాట్లాడుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్. వేదికపై కొండా సురేఖ, డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, బండి సంజయ్, సీఎం రేవంత్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నేవీ అధికారులు

**దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర**

తెలంగాణ పేరుకు కొత్త రాష్ట్రమే అయినా ఎంతో పురాతన చరిత్ర ఉంది. మౌర్యులు, శాతవాహనులు, కాకతీయుల ఏలుబడిలోనే ఈ ప్రాంతం వ్యవసాయంలో ముందంజలో ఉంది. ఆధునిక కాలంలోనూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రాచీనకాలం నుంచి ఇప్పటివరకు ఇక్కడి ప్రజల అవసరం దేశానికి ఎంతో ఉంది. మొదటినుంచి రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ కీలకంగా ఉంది. ప్రస్తుత వీఎల్ఎఫ్ ప్రాజెక్టుతో స్థానికులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి తప్ప ఎలాంటి నష్టం ఉండదు. నిర్మాణ సమయంలో అవసరమైతే బాధితులకు పునరావాసం ఏర్పాటు హామీని పరిశీలిస్తాం" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి ప్రసంగించారు.

**రూ.3100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం**

ఈ రాడార్ స్టేషన్‌ను 2,900 ఎకరాల్లో రూ.3,100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, చేవెళ్ల, మహబూబ్‌నగర్ ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, యాదయ్య, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బేగంపేట విమానాశ్రయంలో రాజ్‌నాథ్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్**

బేగంపేటలో రాజ్‌నాథ్‌సింగ్‌కు ఘన స్వాగతం

బేగంపేట, న్యూస్‌టుడే: రాడార్ స్టేషన్ శంకుస్థాపన కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భారత వాయుసేన ప్రత్యేక విమానంలో మంగళవారం ఉదయం 11.35 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్‌లో దామగుండం వెళ్లేందుకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ,

ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. హెలికాప్టర్‌లో దామగుండం వెళ్లాల్సి ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో రాజ్‌నాథ్‌సింగ్, బండి సంజయ్ తదితరులు విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రాజ్‌నాథ్‌సింగ్ సాయంత్రం


4 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో బేగంపేట విమానాశ్రయం చేరుకుని ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు మరో హెలికాప్టర్‌లో దామగుండం వెళ్లి.. తిరిగి సాయంత్రం 4.22 గంటలకు బేగంపేట చేరుకున్నారు.


2లో..

## ఆత్మనిర్భర్'లో భాగంగా..
# డేటా సెంటర్లు
### దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
### టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోదీ


2లో..

# ఫాక్స్‌కాన్ ఘనత మాదేనన్న కెటిఆర్


2లో..

# గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్
### పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు


2లో..

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా
### మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
### జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
### రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
### ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
### కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

# ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా
## క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న?

**న్యూఢిల్లీ,**ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత




ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై
# రాజకీయమా
### కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## ఫాక్స్‌కాన్ ఘనత మాదేనన్న కెటిఆర్

**హైదరాబాద్:** లక్ష మంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్‌కాన్ కంపెనీని కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరికొన్ని నెలల్లో కంపెనీ ప్రారంభం కానుండటం గర్వంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టి మరింత విస్తరిస్తారని ఆశిస్తున్నానని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హాన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు చెందిన ఫాక్స్‌కాన్ తెలంగాణలో రూ.1656 కోట్లకుపైగా పెట్టుబడితో కొంగరకలాన్‌లో పరిశ్రమను నెలకొల్పనుంది. దీనికి సంబంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో 2023లో ఫాక్స్‌కాన్ ఒప్పందం చేసుకున్నది. గతేడాది మార్చి 15న కొంగరకలాన్‌లో కేటీఆర్ ఫాక్స్‌కాన్‌కు భూమిపూజ చేశారు. తాజాగా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సముఖత వ్యక్తం చేసింది.

## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

న్యూఢిల్లీ: నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా



**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామా

, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

# రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్:**రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్గ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ూఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

### పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్:** గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్‌సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు



**హైదరాబాద్:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## అర్ధరాత్రి ఆటో ఎక్కిన యువతిపై అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్:** తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా

ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

**హైదరాబాద్:**రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని

సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం!




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల స్కిల్ యూనివర్సిటీని పెట్టి, ఐటిఐలకు అనుసంధానం చేసి, కార్పొరేట్ కంపెనీలకు ఎటాచ్ చేసి ఉద్యోగాలను కల్పించాలనే భావన హర్షణీయం.రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక, సంస్థల పాఠశాలల్లో 11,062 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలనుకోవడం, కార్యరూపం దాల్చడం శుభపరిణామం. భారత ప్రభుత్వం జాతీయ విద్యా పాలసీ 2020 (ఎన్ఇపి 2020)లో మన దేశానికి ఒక మిలియన్ పైగా ఉపాధ్యాయుల అవసరం ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ క్షేత్రస్థాయిలో గణాంకాల ప్రకారం 2.5 లక్షల పైగా ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నట్లు నిర్ధారించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, కేవలం ప్రభుత్వానిదే బాధ్యత కాదు, ప్రజలందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యా రంగాన్ని బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. "మీ పైన ఉన్న బల్బును చూస్తే, మీకు థామస్ అల్వా ఎడిసన్ గుర్తుకు వస్తారు. టెలిఫోన్ బెల్ మోగినప్పుడు మీకు అలెగ్జాండర్ గ్రాహం బెల్ గుర్తుకు వస్తారు. నోబెల్ బహుమతి పొందిన మొదటి మహిళా వ్యక్తి మేరీక్యూరీ. మీరు నీలాకాశాన్ని చూసినప్పుడు, మీకు గుర్తుకు వచ్చేది సర్.సి.వి. రామన్". మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించినప్పుడు మాట్లాడిన మాటలివి. ప్రతి విద్యార్థి పరిశోధనలపై, తన సొంత ఆలోచనలను పదును పెట్టి, మన దేశ ఖ్యాతిని నిలబెట్టాలి. ప్రతి ఉన్నత పాఠశాలలో, ప్రతి జూనియర్ కాలేజీలో ప్రభుత్వం ఒకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టాలి. ఐ.టి.ఐ.లకు ప్రాధాన్యతను ఇవ్వాలి. ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశోధనా రంగంలో ప్రాముఖ్యతనిస్తే, తయారీ, నిర్మాణం, పునరద్పాదకత, ఇంధన వనరులు, రవాణా తదితర రంగాల్లో భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు పుట్టుకొస్తాయి. స్వర్గీయ డా. అబ్దుల్ కలాం మాజీ రాష్ట్రపతి ఎక్కడో రామేశ్వరంలో డైలీపేపర్లు వేసుకుంటూ జీవించిన ఓ పిల్లాడు, రోజు రోజుకు ఎదుగుతూ, దేశం గర్వించదగ్గ సైంటిస్ట్‌గా మారడం, తదనంతరం దేశ రాష్ట్రపతిగా ఎదగడం, పద్మభూషన్, పద్మవిభూషణ్, భారతరత్న మొదలగు అతి గొప్ప అవార్డులు పొందడం, దేశం గర్వించదగ్గ విషయం. ఆయన నేటి విద్యార్థులకు ఆదర్శం, విద్యార్థులలో విజ్ఞానాన్ని నింపడానికి ప్రయత్నం చేశాడనీ, భారత రాష్ట్రపతిగా ప్రపంచ శాంతి కోసం పరితపించాడనీ కొనియాడుతూ.. ఐక్యరాజ్య సమితి ఆయన జయంతి రోజైన 15 అక్టోబర్‌ను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్ణయించింది. ఆయన భారతదేశానికి 11వ రాష్ట్రపతి(2002-2007) రాజకీయ నాయకుడిగా, శాస్త్రవేత్తగా, ఉపాధ్యాయుడిగా ఉండి, 27 జులై 2015న ఐఐఎం షిల్లాంగ్‌లో విద్యార్థులకు ఉపన్యాసం ఇస్తూనే తన 83వ ఏట గుండెపోటుతో మరణించాడు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలుగా ఉండి, విద్యార్థుల్లో జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందిస్తేనే మంచి సమాజం నిర్మితమవుతుందని డా. అబ్దుల్ కలామ్ అన్నారు. ప్రభుత్వాలు, విద్యారంగ నిపుణుల సలహాలు తీసుకుని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు వేయాలి. అధికారంలోకి వచ్చిన ప్రతి ప్రభుత్వం తన ఇమేజ్ కొరకు కొత్త తరహా పాఠశాలలను, కళాశాలలను నెలకొల్పడం, పాఠశాలల విద్యా నాణ్యతను పట్టించుకోకుండా కేవలం పాఠశాలలు, కళాశాలల సంఖ్యను పెంచడం పైనే దృష్టి పెట్టింది. కనీసం ఇప్పుడైనా విద్యా నాణ్యతను పెంచడంపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆశిద్దాం. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.3% మాత్రమే నిధులు కేటాయించింది. 2022-23 సంవత్సరంలో దాదాపు 8500 ప్రభుత్వ పాఠశాలల్లో 20 మంది కన్నా తక్కువ విద్యార్థులున్నారు. 1864 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులే లేరు. పాఠశాలల, కళాశాలల పర్యవేక్షణాధికరులు సరిపోయినంత మంది లేరు. ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో టీచర్ పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ యూనివర్సిటీలలో 2వేలకు పైగా ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని సెకండరీ విద్యాశాఖలో 64 డిప్యూటీ జిల్లా విద్యాశాఖాధికారుల పోస్టులు, 8 జిల్లా విద్యాశాఖాధికారుల పోస్టులు ఉపాధ్యాయులను తయారు చేసే డైట్ కళాశాలల్లో 189 లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ గురుకుల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, కెజిబివి పాఠశాలల నాణ్యతపైన ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సరిపడా తరగతి గదులు ఉన్నాయా? లేదా? సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడా, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం ఉందా? ఇటువంటి విషయాలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్న 17 ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు, 4036 కాలేజీలను సమగ్రంగా అభివృద్ధి చేసినప్పుడే విద్యలో నాణ్యతను సాధించగలం. కాలానుగుణంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుంటూ, బోధనా నైపుణ్యాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు మెరుగుపరుచుకోవలసిన అవసరం ఉంది. ఆధునిక ఉపాధ్యాయుడు విద్యార్థికి -ఒక స్నేహితుడుగా, ఒక తత్త్వవేత్తగా, ఒక మార్గదర్శకుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయులు ఉన్నత ప్రమాణాలను పాటించి మంచి పౌరులను అందించాల్సిన బాధ్యత ఉంది. ఉపాధ్యాయులు తమ అలవాట్లలో, ఆలోచనలలో, జీవిత విధానాలలో విద్యార్థికి ఆదర్శంగా ఉండాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, కేవలం ప్రభుత్వానిదే బాధ్యత కాదు, ప్రజలందరి బాధ్యత. ప్రజల పన్నుల ద్వారా ప్రజాప్రభుత్వాలు, ప్రభుత్వ బడ్జెట్ ఏర్పడుతుంది. ప్రజలకు, అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు, అందరిది సమిష్టి బాధ్యత. ప్రతి ఒక్కరూ విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని విద్యా రంగాన్ని బలోపేతం చేయవలసిన అవసరం ఉంది.

# టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం.

**రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఆర్ఓబి నిర్మాణ పనులు ఆలస్యం.**

**కౌన్సిలర్ గా కూడా గెలవలేని మహేష్ కుమార్ గౌడ్, తమను విమర్శించడం శోచనీయం.**

**ఎంపీ ధర్మపురి అరవింద్.**



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 15:**

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అవగాహన లేని వ్యాఖ్యలు హాస్యాస్పదమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయక పోవడంతోనే ఆర్ఓబి నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఎప్పుడో డిపాజిట్ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకున్నా అష్టకష్టాలు పడుతూ కాంట్రాక్టర్లు పనులు చేస్తున్నారని పేర్కొన్నారు.

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడారు. రూ" 93 కోట్లతో మాధవనగర్ ఆర్ఓబి పనులు ప్రారంభమైతే ఇప్పుడు రూ.120 కోట్లకు చేరిందని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ చేతనైతే రాష్ట్ర ప్రభుత్వ వాటాను తొందరగా మంజూరు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ లకు బిల్లులు ఇవ్వకపోవడంతోనే ఆర్ఓబి పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థను భ్రష్టు పట్టించి పోయిందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఒక్క ఎన్నికలో కూడా గెలిచిన వ్యక్తి కాదని, ఆయనకు వ్యవస్థ పై కనీస అవగాహన లేదన్నారు. కౌన్సిలర్ గా కూడా గెలవలేని మహేష్ కుమార్ గౌడ్, తమపై విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు.

**కేంద్రం నిధులు ఎప్పుడో విడుదల అయ్యాయి.**

అడవి మామిడిపల్లి నిర్మాణ పనులకు కేంద్ర నిధులు ఎప్పుడో వచ్చాయని ఇప్ప టివరకు రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా కూడా ఇవ్వలేదని ధర్మపురి అరవింద్ అన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతోనే ఆర్ఓ బి నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతు న్నాయన్నారు. అడవి మామిడిపల్లి ఆర్ఓబి నిర్మాణ పనులకు సంబంధించి ఒక నెల రోజులు పూర్తి సమయాన్ని కేటాయించి ట్రాఫిక్ ను డైవర్ట్ చేస్తే నిర్మా ణ పనులు పూర్తి చేస్తానని సదరు కాంట్రాక్టర్ చెప్పినట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.

**హైదారాబాద్ లో ఒక్క సీటు గెలవలేకపోయాం.**

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి 48 సీట్లు వచ్చినా.. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా ఎందుకు గెలవలేకపోయామని, దీనిపై పార్టీ ఆలోచన చేయాలని ఎంపీ అర్వింద్ వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ

ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తుందనుకున్న పార్టీ, కేవలం 8 సీట్లకే ఎందుకు పరిమితమైందో బీజేపీ పార్టీ శ్రేణులు ఆలోచచించుకోవాల్సిన అవసరం ఉందని విలేఖర్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు బీజేపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికైనా అధికారంలోకి వచ్చేలా పార్టీ కృషి చేయాలని, బీజేపీ అధికారంలో ఉంటె చిల్లర పనులు చేసే వాళ్ళను తొక్కి పెట్టేవాళ్ళమని అన్నారు.

# అపర మేధావి ఎపిజె. అబ్దుల్ కలాం.

**- సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.**



**వేగుచుక్క న్యూస్, సిరికొండ, అక్టోబర్ 15:**

అపర మేధావి,భారత రత్న డాక్టర్ ఎపిజె. అబ్దుల్ కలామ్ అని, అతని జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని, అత్యంత సాధారణమైన కుటుంబంలో జన్మించి ఇస్రో శాస్త్రవేత్తగా, భారత దేశానికి 11వ రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి ఆయన అందించిన సేవలు అనిర్వచనీయమని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్. ఏ పీ జే అబ్దుల్ కలాం (అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్) 93వ జయంతినీ మంగళవారం సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూల మాలను వేసి, నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, తమిళ నాడు లోని రామేశ్వరంలో మామూలు కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం చదువును మాత్రమే నమ్ముకొని క్రమశిక్షణ, అంకితభావం, చిత్తశుద్ధితో విశ్వ విజేతగా నిలిచేలా చేసిందన్నారు. జీవితంలో విద్యార్థి దశ కీలక ఘట్టం అని నిరంతరం నేర్చుకోవాలనే తపనే ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకునేలా చేస్తుందని ఆర్. నర్సయ్య అన్నారు. సమాజ స్థితి గతులను అంచనా వేసుకుంటూ వినూత్న ఆలోచనలు, సమకాలీన ప్రపంచంలో అత్యంత కీలకమైన అంశాలను బేరీజు చేసుకుంటూ నిత్య నూతనంగా సాధన చేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. తుది శ్వాస ఉన్నంత వరకు భారత మాత సేవలో తరించి యువత భవిత కోసం తపించిన మహా తపస్వి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత సన్మార్గంలో నడచి మహనీయుల ఆశయాలకు ప్రమిదలు కావాలని నర్సయ్య ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.

**పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్ డిమాండ్.**

**ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపాలని సూచన.**



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 15:**

రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ.6వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో వెంటనే చర్చలు జరిపాలని, సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. నగరంలో ఎన్.ఆర్. భవన్ మంగళవారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న విధానాలనే, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని ఆరోపించారు. ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తుందన్నారు. గత 3ఏళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు, ఎదురవుతు న్నాయన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరీ సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు, జీతాలు చెల్లించలేమని కళాశాలల బంద్ కు పిలుపునివ్వడ బాధాకరమన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలోని డిగ్రీ, పిజి కళాశాలలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి వలన వారు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే, విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నిరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు మహిపాల్, నాయకులు మమత, నజీర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి అర్బన్ ఎమ్మెల్యే అభినందన.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 15:**



జిల్లాకు చెందిన క్రీడాకారుడు తాడూరి దీక్షిత్ అంతర్జాతీయ పుషూ క్రీడాపోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మంగళవారం దీక్షిత్ ను అభినందించారు. దీక్షిత్ ఇటీవల కర్ణాటకలో నిర్వహించిన సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు సెలెక్ట్ అయ్యాడు. ఈ నెల 17 నుంచి 22 వరకు జార్జియా దేశంలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నాడు.

# కలెక్టర్ ను కలిసిన నుడా చైర్మన్ వేణు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును నిజామాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నుడా చైర్మన్ గా ప్రభుత్వం తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన తరువాత, వేణు కలెక్టర్ ను కలిసి సన్మానించారు. తన ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని వేణు ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మేయర్ పదవిని గెలవడమే లక్ష్యం.

- **అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ.**
- **ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం.**
- **పాల్గొన్న ఎంపీ అరవింద్, బీజేపీ నాయకులు.**





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 15:**

నగరంలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవిని గెలవడమే లక్ష్యంగా పనిచేయాలనిఅర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ పిలుపునిచ్చారు. నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం బీజేపీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు అరవింద్ ధర్మపురి ముఖ్య అతిథిగా హాజరూ కాగా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా సభను ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, కార్పొరేటర్లు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. "దేశ ప్రజలు మోదీని పూర్తి విశ్వాసంతో మద్దతు ఇస్తున్నారని, వారి ఆశీస్సులతో భారతదేశం కొత్త శిఖరాలకు ఎదుగుతోందన్నారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశం ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు, గత పది సంవత్సరాల్లో తీసుకొచ్చిన పథకాలు ప్రతి సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకొచ్చాయని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో భాజపా నాయకత్వంపై ప్రజలు అపారమైన విశ్వాసం ఉంచారని" అన్నారు.రాబోయే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్నీ స్థానాల్లో విజయాన్ని సాధించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని ధన్‌పాల్ స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రజలు భాజపా పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారని, వారి నమ్మకాన్ని మరింతగా బలోపేతం చేసి మేయర్ పదవిని గెలవడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి పునాదులు వేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# పార్టీ సభ్యత్వ నమోదులో ఇందూరు నెంబర్ వన్.



**- బీజేపీ ఎంపీ అరవింద్.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 15:**

భారతీయ జనతా పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ టాప్ లో నిలిచిందని, మిగతా పార్లమెంట్ నియోజకవర్గాల కంటే సభ్యత్వ నమోదు కార్యక్రమం ముందంజలో ఉండటం సంతోషంగా ఉందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ఎంపి ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ అర్బన్ పరిధిలోని దుబ్బ, ఖలీల్ వాడి ప్రాంతాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ, మిగతా పార్లమెంట్ నియోజకవర్గాల కంటే నిజామాబాద్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముందంజలో ఉండటం సంతోషంగా ఉందని, దీనికి కృషిచేసిన ప్రతి బిజెపి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఇలాంటి స్ఫూర్తితోనే భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, స్థానిక కార్పొరేటర్ ప్రవళిక, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆంగన్ వాడీల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి.


**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 15:**




సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ.లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవేక్షణలు చేయాలని, ఆంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని ఆంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తు లను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట,పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్దులు నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గది లో పరిశీలించారు.

భోజనానికి ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఒ. పాల్గొన్నారు.



# డీప్ ఫేక్ వీడియోపై రష్మిక యుద్ధం..

నేషనల్ క్రష్ రష్మిక మందన ప్రస్తుతం తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో సినిమాలు చేస్తూ పాన్ ఇండియా స్టార్ గా దూసుకుపోతోంది. 'యానిమల్' మూవీ తర్వాత రష్మిక క్రేజ్ బాలీవుడ్ లో కూడా పెరిగింది. ఈ ఏడాది హిందీలో విక్కీ కౌశల్ 'చావా' సినిమాతో ఆమె ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. డిసెంబర్ 6న ఈ హిస్టారికల్ బయోపిక్ మూవీ రిలీజ్ కాబోతోంది. అదే రోజు మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పుష్ప 2' కూడా థియేటర్స్ లోకి రానుంది.పుష్ప సినిమాతోనే రష్మిక పాన్ ఇండియా స్టార్ గా మారింది. రష్మిక నటించిన రెండు పెద్ద సినిమాలు ఒకే రోజు పోటీ పడుతూ ఉండటం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే చాలా మంది హీరోయిన్స్ కమర్షియల్ ప్రొడక్ట్స్ కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉంటే రష్మిక మందన సోషల్ యాక్టివిటీస్ లో భాగం కావాలని డిసైడ్ అయ్యింది. సెలబ్రెటీలు సైబర్ క్రిమినల్స్ బారిన ఎక్కువ పడుతూ ఉంటారు. ముఖ్యంగా ఉపయోగించి సెలబ్రెటీల డీప్ ఫేక్ వీడియోలని క్రియేట్ చేస్తూ సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేస్తున్నారు.గతంలో రష్మిక మందన డీప్ ఫేక్ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోపై చాలా మంది నటీనటులు రియాక్ట్ అయ్యారు. అలాంటి వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రష్మిక ఆ వీడియోపై సైబర్ క్రైమ్ కంప్లైంట్ ఇచ్చింది. ఇదిలా ఉంటే తాజాగా తాన సైబర్ క్రైమ్ కోర్డినేషన్ సెంటర్ కు బ్రాండ్ అంబాసిడర్ గా నియామకం అయినట్లు రష్మిక ఇన్ స్టాగ్రామ్ లో వీడియో పెట్టింది.నా డీప్ ఫేక్ వీడియో ఒకటి కొన్నాళ్లక్రితం వైరల్ అయ్యింది. అది ఒక సైబర్ క్రైమ్. అప్పటి నుంచి ఈ సైబర్ క్రైమ్స్ కి వ్యతిరేకంగా ఫైట్ చేయాలని నేను నిర్ణయించుకున్నాను. అలాగే అలాంటి సైబర్ నేరాలపైన అవగాహన కల్పించాలని డిసైడ్ అయ్యాను. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలో నడిచే సైబర్ క్రైమ్ కోర్డినేషన్ సెంటర్ కు బ్రాండ్ అంబాసిడర్ అయ్యాను.దీని ద్వారా క్రైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తాను. ఈ సైబర్ క్రిమినల్స్ అందరిని ఏదో ఒక రూపంలో టార్గెట్ చేస్తారు. వారి ఉచ్చులో చిక్కకుండా మనం నిరంతరం అలెర్ట్ గా ఉండాలి. మనల్ని మనం వారి నుంచి కాపాడుకోవాలి. అలాగే ఈ సైబర్ క్రైమ్స్ బారిన ఎవరూ పడకుండా చూడాలి. నేను నా బాధ్యతగా ఇకపై ఈ సైబర్ నేరాలపై అందరిని చైతన్య పరిచే ప్రయత్నం చేస్తాను. దేశాన్ని ఈ నేరగాళ్ల చేతిలోంచి కాపాడాల్సిన బాధ్యత ఉంది అంటూ రష్మిక వీడియో పోస్ట్ పెట్టింది. ఈ వీడియోకి నెటిజన్లు నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి.

# 'దో పత్తి' ట్రైలర్ విడుదల



బాలీవుడ్ హీరోయిన్ కృతిసనన్, కాజోల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'దో పత్తి'. కృతి డ్రీమ్ ప్రాజెక్టుగా బ్లూ బటర్ప్లై ఫిలిమ్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను మేకర్లు విడుదల చేశారు. కృతిసనన్ పదేళ్లుగా నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ చిత్రం ద్వారా ఆమె నిర్మాణరంగంలోకి అడుగు పెట్టారు. ఈనెల 25 నుంచి 'దో పత్తి' సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్నట్లుగా అధికారికంగా మేకర్లు ఇప్పటికే ప్రకటించారు. హిందీతోపాటుగా తెలుగులో కూడా ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. మిస్టరీ థ్రిల్లర్ కథతో రానున్న ఈ చిత్రంలో కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. 2015లో దిల్‌వాలే సినిమాలో కృతిసనన్, కాజోల్ ఇద్దరూ కలిసి తొలిసారి నటించారు. సుమారు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ 'దో పత్తి' సినిమాతో వెండితెరపై కనిపించనున్నారు.


# రూ. 500 కోట్ల వసూళ్ల మార్క్ దాటేసిన దేవర

మళ్లీ ఎప్పుడు దేవర అని గట్టిగానే అడుగుతున్నారు నందమూరి అభిమానులు. ఈ సారి వాళ్లు మళ్లీ ఎప్పుడు అని అడుగుతున్నది దేవర సెకండ్ పార్ట్ గురించి కాదు. ట్రిపుల్ ఆర్ క్రియేట్ చేసిన వెయ్యి కోట్ల మార్క్ గురించి... దేవర 16 రోజుల కలెక్షన్లను మేకర్స్ సగర్వంగా అనౌన్స్ చేసిన ఈ టైమ్‌లో థౌజండ్ క్రోర్స్ గురించి మాట్లాడుతున్నారు అభిమానులు. మళ్లీ ఎప్పుడు దేవర అని గట్టిగానే అడుగుతున్నారు నందమూరి అభిమానులు. ఈ సారి వాళ్లు మళ్లీ ఎప్పుడు అని అడుగుతున్నది దేవర సెకండ్ పార్ట్ గురించి కాదు... ట్రిపుల్ ఆర్ క్రియేట్ చేసిన వెయ్యి కోట్ల మార్క్ గురించి... దేవర 16 రోజుల కలెక్షన్లను మేకర్స్ సగర్వంగా అనౌన్స్ చేసిన ఈ టైమ్‌లో థౌజండ్ క్రోర్స్ గురించి మాట్లాడుతున్నారు అభిమానులు. 16 రోజుల్లో మన దేవర 500 కోట్లకు పైగా కలెక్ట్ చేశాడహో



అని సగర్వంగా చెప్పేశారు మేకర్స్. ఎన్టీఆర్ ఒన్ మ్యాన్ షో అని సూపర్‌హిట్ చేసేశారు మూవీ లవర్స్. ఆరేళ్ల తర్వాత తారక్ సోలో హీరోగా చేసిన ఆ మాత్రం కలెక్ట్ చేయకపోతే ఎలా అని అంటున్నారు ట్రేడ్ పండిట్స్. దేవర ఓ బెంచ్‌మార్క్ ని టచ్ చేసింది.. మరి ట్రిపుల్ ఆర్ చేసినట్టు వెయ్యి కోట్లకు పైగా కలెక్ట్ చేయగల సత్తా ఉన్న లేంటనే ఆరా మొదలైంది. ఇప్పుడు నార్త్ లో హృతిక్‌తో కలిసి వార్2లో చేస్తున్నారు తారక్. ఆను వచ్చే ఏడాది విడుదల చేయాలన్నది ప్లాన్. ఏ మాత్రం ప్రేక్షకులకు కనెక్ట్ అయినా, థౌజండ్ క్రోర్స్ మైల్‌స్టోన్‌ని క్రాస్ చేయడం చాలా ఈజీ అనే టాక్ వినిపిస్తోంది. సోలో హీరోగా తారక్ ఆ ఫీట్‌ని టచ్ చేయాలంటే నెక్ట్స్ కనిపిస్తున్న హోప్ నీల్ మూవీనే. కర్ణాటక బోర్డర్స్ దాటితే ఎవరికీ తెలియని హీరోకి కేజీయఫ్‌తో రాకీభాయ్ యష్‌గా ప్యాన్ ఇండియా గుర్తింపు తెచ్చిపెట్టిన క్రెడిట్ నీల్ సొంతం. అలాంటిది. ఆల్రెడీ ప్యాన్ ఇండియా రేంజ్ ఉన్న తారక్‌కి వెయ్యి కోట్ల ఇవ్వడం నీల్‌కి ఏమంత కష్టం కాదని మాట్లాడుకు ంటున్నారు జనాలు. సో, తారక్ సోలో హీరోగా థౌజండ్ క్రోర్స్ పోస్టర్ నీల్ మూవీకి పడుతుందా? అనే ఆసక్తి క్రియేటయింది.

# సుశాంత్ ఇంటిని కొనేసిన ఆదాశర్మ



పబ్లిసిటీ కోసమే అన్న విమర్శలను తోసిపుచ్చిన నటి బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన తరవాత ఆ ఇంటిని రీమోడలింగ్ చేసి ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు. గతంలోనూ ఈ ఇంటిపై అదా ఇలాంటి కామెంట్సే చేశారు. సుశాంత్ ఇంటిని చూడగానే తనకు ఎంతో పాజిటివ్‌గా అనిపించిందన్నారు. అందుకే కొన్నట్లు వెల్లడించారు. మొత్తం రీమోడలింగ్ చేశానన్నారు. మొదటి అంతస్తుని గుడిలా మార్చేసి నట్లు చెప్పారు. ఒక గదిని మ్యూజిక్ రూమ్‌గా, మరో దాన్ని డ్యాన్స్ స్టూడియోగా చేశానన్నారు. టెర్రస్ మొత్తం గా÷-డ్గ÷న్‌లా మార్చేసినట్లు తెలిపారు. నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న ఆత్మహత్య చేసుకున్నారు. తన నివాసంలోనే ఉరి వేసుకున్నారు. సినిమాల్లో అవకాశాలు లేకపోవడం, వ్యక్తిగత కారణాల వల్ల మానసిక కుంగుబాటుకు గురి కావడంతోనే ఆయన మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఇప్పుడు అదే ఇంటిని అదా కొనుగోలు చేసి అందులోకి షిఫ్ట్ కావడంతో బాలీవుడ్‌లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# కొత్త సినిమాను ప్రారంభించిన సాయిదుర్గా తేజ్




వైవిధ్యమైన కథలు ఎంచుకునే హీరోల్లో సాయి దుర్గా తేజ్ ఒకరు. 'విరూపాక్ష', 'బ్రో' తర్వాత ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్త సినిమాను ప్రకటించారు. ఎస్‌డిటి18 వర్కింగ్ టైటిల్‌తో ఇది తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం కానున్నారు. 'ధైర్యాన్నే తన కవచంగా, ఆశనే ఆయుధంగా చేసుకున్న ఈ వ్యక్తి అందరికోసం నిలబడతాడు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే' అనే క్యాప్షన్‌తో ఓ వీడియోను విడుదల చేస్తూ చిత్రబృందం సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

# వాళై చిత్రంతో అద్భుత నటన



దర్శకుడి ప్రతిభ అంటున్న నటి నిఖిలా విమల్‌తాను ఒక పరికరాన్ని మాత్రమేనని, దర్శకుడు తనకు నచ్చిన రీతిలో మలచుకున్నారని హీరోయిన్ నిఖిలా విమల్ అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఆయన స్వీయ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'వాళై'ఇటీవల విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో పూంగొడి టీచర్‌గా కీలక పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించిన నిఖిలా విమల్ చిత్రంలో నటించిన తన అనుభవం, పూంగొడి టీచర్ పాత్రను దర్శకుడు మలిచిన తీరు వర్ణించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వాళై' సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప విషయం. ఆ పాత్రకు తగినట్టుగా దర్శకుడు నన్ను మలుచు కున్నారన్నారు. నేను ఒక పరికరాన్ని మాత్రమే. 'కర్ణన్' చిత్రంలో హీరోయిన్ రజీషా విజయన్ పాత్రకుడబ్బింగ్ చెప్పడానికి చెన్నైకి రాగా ఆ సమయంలోనే 'వాళై'చిత్రం గురించి దర్శకుడు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం చిత్రాన్ని నిర్మించి, అందులో నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్రను ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.

# టెంపుల్ ట్రెజరీ ఆధారంగా నాగబంధం

'పెదకాపు' చిత్రంతో పరిచయమైన విరాట్‌కర్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. నభా నటేశ్ కథానాయిక. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, తారక్ సినిమాస్ సంస్థలతో కలిసి ఎన్.ఐ.కె.స్టూడియోస్ పతాకంపై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పకులు. ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నిచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు అజయ్ భూపతి గౌరవ దర్శకత్వం వహించారు. ఏషియన్ సునీల్ చిత్రబృందానికి స్క్రిప్ట్‌ని అందజేశారు. తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి ఆలయంలో నిధి, పూరి జగన్నాథ ఆలయంలో రత్న భాండాగారాన్ని తెరిచిన తర్వాత గుప్తనిధుల అంశం చర్చనీయాంశంగా మారింది.

